# డా.వైఆర్‌కే చిరస్మరణీయుడు


## వైఆర్‌కే వైద్య శిబిరంలో డా.గౌతమ్ జాబిశెట్టి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తను జీవితాంతం పేదల అభ్యున్నతికోసం కృషిచేసి, పేద ప్రజలకు ఆరోగ్యం పంచాలన్న ఆశయంతో వైద్య వృత్తిని ఆదర్శంగా నిర్వహించి ఒక్క రూపాయితోనే ప్రజలకు సేవలు అందించిన డా.వైఆర్‌కే చిరస్మరణీయుడని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా.గౌతమ్ జాబిశెట్టి అన్నారు. ఖమ్మంలోని కిన్నెరసాని థియేటర్ సమీపంలోని గుమస్తాల సంఘం భవనంలో శనివారం నెలనెలా డా.వైఆర్‌కే వైద్య శిబిరం కార్యక్రమాన్ని డా.వైఆర్‌కే తనయుడు, ప్రముఖ వైద్యులు డా.వై.రవీంద్రనాథ్, తదితరులతో కలిసి డా.గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.వైఆర్‌కే పేరుతో నిర్వహిస్తున్న వైద్య శిబిరం ఖమ్మం చుట్టుపక్కల మండలాలకు చెందిన పేదలకు ఉచితంగానే ఆరోగ్యం పంచుతోందన్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటుగా నెలకు సరిపడా మందులు అతితక్కువకే అందిస్తున్నారని అన్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న పని ఒత్తిడితో బీపీ, షుగర్, తదితర వ్యాధులు విజృంభిస్తున్న వేళ ఇలాంటి వైద్య శిబిరాలు చాలా అవసరమని అన్నారు. దినసరి కూలీలకు, రెక్కల కష్టంతో కుటుంబాలను పోషించుకునే వారికి అతితక్కువకే అవసరమైన వైద్య చికిత్సలు, నెలకు సరిపడా మందులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. సుమారు రూ.1500ల విలువ చేసే మందులు కేవలం రూ.100లకే అందించడం గొప్ప విషయమన్నారు. డా.వైఆర్‌కే ఆశయం ఈ విధంగా ప్రజల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకుంటుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం గురించి డా.గౌతమ్ మాట్లాడుతూ ప్రజలు తగిన వ్యాయామ, ఆహార నియమాలను పాటిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. మారుతున్న జీవనశైలి ఆరోగ్యాన్ని దెబ్బ తీసే విధంగా ఉంటున్నదన్నారు. డా.వైఆర్‌కే నెలనెలా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. యలమంచిలి రవీంద్రనాథ్, డా. కొల్లి అనుదీప్, డా.జడల రణధీర్, డా.విక్రమ్ సింగ్, డా.పి.సుబ్బారావు, డా.నాగేశ్వరరావు, డా.కె.యు.భాస్కర్, డా.వెంకటేశ్వర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, వైద్య శిబిర నిర్వాహకులు యర్రా శ్రీకాంత్, యాదాల చార్లెస్, బండారు రమేష్, యర్రా శ్రీనివాసరావు, భుక్యా శ్రీనివాసరావు, బండారు యాకయ్య, పత్తిపాక సులోచన, శీలం వీరబాబు, ఇంటూరి అశోక్, ఉసేనయ్య, మలిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు






### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు

# రాజ్యాంగ విరుద్ధం

**తిరుమలాయ పాలెం, కెరటం న్యూస్**

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడం (ఈడబ్ల్యూఎస్) రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం విచారకరమని మాల మానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న అగ్రవర్ణ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు సమర్ధించడం ఎంతవరకు సమంజసమని అగ్రవర్ణ పేదలుగా చెప్పుకుంటూ రిజర్వేషన్లు ఉన్నత వర్గాలే అనుభవిస్తారని అగ్రకులాల్లోని పేదలకు ఆర్థికపరమైన స్కీములు పెట్టి అభివృద్ధి చేయాలి తప్ప విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ విరుద్ధం రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదని ఆర్థిక అభివృద్ధి పథకం అంతకంటే కాదని ప్రజాస్వామ్యంలో ప్రతి కులానికి తమ తమ జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ అధికార పదవులలో వాటా ఇవ్వాలని రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఇది రాజ్యాంగ వరంగా చెల్ల బాటు కాదని (ఈడబ్ల్యూఎస్ )పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై గురువారం తిరుమలాయపాలెంలో మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యతిరేకం కాదని అగ్రవర్ణ పేదల రెక్కలు లేకుండా జనాభా గణాంకాలు లేకుండా 10 శాతం రిజర్వేషన్లు ఎలా సమర్ధిస్తారని అనగారిన వర్గాలు ఆర్థిక అభివృద్ధిని ఆకాంక్షించి సామాజిక సమానత్వం సాధించడానికి రిజర్వేషన్లు ఉన్నాయని అయితే రిజర్వేషన్లు అర్థాన్ని మార్చే ప్రక్రియ సుప్రీంకోర్టు ద్వారా జరగడం మనువాద పార్టీల కుట్రలో భాగమేనని ఇలా జరగడం అత్యంత బాధాకర మన్నారు ఆర్థిక ప్రమాణాలపై రిజర్వేషన్ ప్రవేశపెట్టడం అనుమతించ దగినది కానీ ఎస్సీ ఎస్టీ ఆఫీసులలో వెనుకబడిన తరగతుల వారు ప్రయోజనాలు పొందుతున్నారని కారణంతో వారికి మినయింపు 103వ రాజ్యాంగ సవరణ చట్టంలోని సెక్షన్3 రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తుంది ఇది రాజ్యాంగ విరుద్ధం వెనుకబడిన తరగతుల వారు ప్రయోజనాలు పొందుతున్న వారిలో ఏదో ఒక విధంగా మెరుగైన స్థానంలో ఉన్నారని ఇప్పటికీ విశ్వసినియంగా నమ్మలేకపోతున్నామని జస్టిస్ బట్ తన మైనార్టీ తీర్పులో ఆర్టికల్ 16 (1) ఆర్టికల్ 16 (4) ఒకే సమానత్వం సూత్రపు కోణాలన్నీ సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసింది ఈడబ్ల్యూఎస్ కోట్ల నుంచి ఎస్సీ, ఎస్టీలను మినాయించడం వారి పట్ల వివక్ష చూపడమే ఆర్థిక పేదరికం ఆర్థిక వెనుకబాడుతనం ప్రతిపాదికన రిజర్వేషన్లు అనుమతించి నప్పటికీ ఎస్సీ ఎస్టీ ఓబీసీలను మినాయించడం రాజ్యాంగ విరుద్ధం2001 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలలో 38 '/శాతం' ఎస్టీలలో 48 శాతం దరిద్రపు దిగువన ఉన్నట్లు సిన్హో కమిషన్ నివేదిక పేర్కొంది రిజర్వేషన్లు కు 50 శాతం పరిమితిని కూడా103వ రాజ్యాంగ సవరణ ఉల్లంఘిస్తుంది 50 శాతం నిబంధనలకు ఇలా ఉల్లంఘను అనుమతిస్తే మరో మార్గంగా మారుతుంది కనుక ఆర్థిక ప్రమాణాలు ఆధారంగా రిజర్వేషన్లు. చెల్లవు ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీలను మినహాయిస్తూ చేసిన 103వ సవరణ రాజ్యాంగ విరుద్ధం ఈ తీర్పు వ్యతిరేకంగా దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సామాజిక వేత్తలు ప్రజా సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉద్యమిం చాలన్నారు.

### కాంగ్రెస్‌లో భారీ చేరికలు..

## పార్టీ కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే భట్టి విక్రమార్క



**బోనకల్ నవంబర్ 10 (కెరటం న్యూస్)**

మండల పరిధిలో గోవిందపురం, ఎల్, గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నుండి కొమ్ము స్వామిదాసు, దొండపాటి ఏసు. ఎస్సీ వర్గానికి చెందినవారు. సిపిఎం పార్టీ నుండి, చింతలచెరువు బసవ నారాయణ ,సామ్ పొంగు రమేష్, దేగల ప్రభాకర్ ఎస్కే వల్లి, బీసీ వర్గానికి చెందినవారు, టిడిపికి చెందినవారు, ఏసుపోగు బాలస్వామి, ఎస్.కె నాగుల మీరా, దాసరి వెంకటేష్, దేగల రాంబాబు, బీసీ మైనార్టీ చెందినవారు, వీరందరూ గోవిందాపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు ఆధ్వర్యంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో, ఈ పది కుటుంబాలను సాదరంగా ఆహ్వానించారు, రాష్ట్రంలోని జరుగుతున్న, సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పట్ల ఆకర్షితులై భట్టి విక్రమార్క సమక్షంలో చేరడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మినేని బాబు యువజన నాయకులు రమేష్ ఉమ్మినేని, గోవిందపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జట్టెం పుల్లయ్య, దారెల్లి చలామత్, ఏ సుపోగు చిన్ని, మంద తిరుమలి, ఇరుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

### జోడయాత్రలో రాహుల్ గాంధీతో కలిసి

## పాదయాత్ర చేసిన అద్దంకి రవి



**మధిర కెరటం న్యూస్**

భారత దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో పాదయాత్రలో భాగంగా సిఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నారాయణఖేడ్ నుండి నాందేడ్ మార్గంలో రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించగా ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీతో కలిసి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రాత్రి కల్లూరు మండలంలోని కల్లూరు పట్టణం, కప్పలబంధం గ్రామాల్లో జరిగిన అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. స్వాములందరితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పెనుబల్లి మండలంలోని గణేష్ పాడు,కొత్తకారాయిగూడెం గ్రామాల్లో జరిగిన పడిపూజలోనూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.